హంస శతకము

13295

శ్రీ

హంసశతకము.

ఇది

మరంగంటి వెంకటరంగనాథ గురుస్వాములవారి సహాయమున

రాజమహేంద్రవర లక్ష్మీవారపుపేట నివాసియగు

మీసాల వెంకన్నగారిచే

రచించఁ బడినది.

సుదర్శినీ ముద్రాక్షరశాలలో ముద్రింపించి ప్రకటింపఁ బడియె.

నరసాపురము.

1913.

సుదర్శని.

తెలుగు వారపత్రిక.

చందా రు 1—8—0

ఇందు అనేక విషయములు ప్రకటింప బడుచుండుటయే కాక విశేషించి యిది మూఢవిశ్వాస వినాశనమునకయి కంకణము గట్టుకొన్న పత్రిక. ఇందలి వ్యాసములు గడు నిర్భయముగాను గంభీరముగాను వ్రాయబడు చుండును.

చందాదారులు కాగోరు వారలకు గొప్ప లాభము.

మానవీమనుకరణము నాటకమును, శంకర రామాయణమను సంగీత సాహిత్యములకు నిలయమయిన స్వర్గయాత్రమయిన హరికథ పుస్తకమొకటియును బహుమానమీయబడును. ఇక పత్రిక ఉచితమే. పత్రిక వలయువారు—

కస్తూరి శివశంకర కవి,
నరసాపురము.

పాముమందు—సీసా 1 కి 1—4—0 లు. పోస్టే 5 అణాలు ప్రత్యేకము.

తేలు, జెర్రి, మండ్రగప్ప కాటులకు మందు—సీసా 1 కి 8 అణాలు. పోస్టేజి 5 అ-ప్ర.

బ్రహ్మకృపాహి కేవలమ్.

హంసశతకము

కందపద్యములు.

శ్రీ కైవల్య పదంబున
ప్రకటముగ వెల్గుచుండి, పరిపూర్ణంబై
యేకమగు కళను మదిలో
జేకొని వందనము చేతు, సిద్ధము హంసా.

గురు మల్లేశ్వర వాక్యము
హరిహర వాణీశునకును, నానందంబై
సరిలేక వెల్గుచుండును
మరువక సేవింతు గురుని, మదిలో హంసా.

యతులన్ గణములు ప్రాసలు
మతిరహితుం డైన యట్టి, మనుజున కిలలో
హితవుగ జూడగ తెగునా
అతులిత వాక్యములు రభస, మందవె హంసా.

సందేహ మేమి లేకమె
అందరిలో వెల్గుచుండు, నాత్మవు నీవే

యిందందనియెడి సంశయ
మందక నిను జూచువాడె ♦ అమలుడు హంసా.

నాదాతీతం బీవని
వేదంబులు బల్కుచుండు ♦ వేడుక తోడన్
ఆది వనాదివి కావని
వాదంబులు జేయుచుండ్రు ♦ వసుధను హంసా.

అంగమున లింగదేహము
భంగముతా జేసినపుడె ♦ బయలై సర్వం
లింగమయుంబుగ దోచును
సంగము లేకుండ వెల్గు ♦ సత్యము హంసా.

గురుకరుణకు పాత్రుండై
గురుచరణము మరువకుండ ♦ గుణరహితునిగా
మరువక దలచుచు నుండిన
పరిపూర్ణం బౌచు వెల్గు ♦ పావన హంసా.

గురువును నరుడని దలువక
హరిహర వాణీశులకును ♦ నాత్మ యటంచున్
పరిపూర్ణ ననుచు గొలిచిన
సరిలేని పదంబు గల్గు ♦ సత్యము హంసా.

గురు రుణము లెట్లు దీరును
గురుసేవలు జేయలేని గుణ హీనులకున్
పరలోక మెట్లు దొరకును

పరమాత్ముని గూడుకొట్లు । పావన హంసా.

గురునకు హరునకు వేరే
పరభావ మెంచునట్టి । పాపాత్ములకున్
సరిలేని నరక మబ్బును
నరకంబుడు బల్కుచుండు । ఘనముగ హంసా.

గురుమూర్తి మూర్తి జూచియు
పరమాత్ముం డితడటన్న । భావజ్ఞులకున్
సరిలేని మోక్షమబ్బును
మరిమరి జన్మంబులెత్త । మరుగరు హంసా.

సారంబగు గురుమంత్రము
పారాయణ మెపుడుజేయు । పావను లిలలో
సారవిహీనంబగు సం
సారంబును జెందబోరు । సత్యము హంసా.

మదిలోపల గురుమంత్రము
ముదమొప్పగ భజనసేయు । ముఖ్యుల కెల్లన్
గొదువేమి లేక మోక్షము
సహజంబుగ నదియొగ్గు । సత్యము హంసా.

కులభావము గుణభావము
మలినాత్ములు నదలలేక । మరిగిరి శీలం
బిలలోన తాను బుట్టుట
మలమూత్రపు కులముగాదె । మహిలో హంసా.

మలమూత్రి కుక్షిలోపల
పలుమారును దుఃఖమంది • పాపపు జనముల్
తెలివిని మిముగన లేకను
కలకాలము పుట్టవలసె • కారణ హంసా.

ఎంగిలి తుంగల మందురు
ఎంగిలి యన నతనిజన్మ • మెంగిలిగాదా
యెంగిలి అంగము గాదా
య్యెంగిలి దినకున్న ముక్తి • యెరుగదు హంసా.

ఎంగిలి జన్మము గాదా
ఎంగిలి యన శబ్దజాల • మెంగిలి గాదా
యెంగిలి వేదము గాదా
ఎంగిలి దినకున్న ముక్తి • యెరుగదు హంసా.

ఎంగిలి భావం బెరుగక
అంగము వదలంగలేరు • అజ్ఞాను లిలన్
ఎంగిలి భావం బెరిగిన
అంగము లేకుండ పూర్ణు • డాగద హంసా.

దీక్షా భావం బెరిగియు
పక్షా పక్షములులేక • భావంబున నీ
సాక్షిత్వ మెరుగ గోరిన

కుక్షిని కైవల్య మందు) • గురుతుగ హంసా.

పన్నుగ హృత్కమలములో
పన్నపు గ్రంథింబులోన • సంపూర్ణం బై
తిన్నగ వెలిగెడి యాత్మను
కన్నుల నెటువలెనుగాంచ • గలవో హంసా.

బిందువు గర్భము మధ్యను
అందముగా శుద్ధధవళ • మగుచును సోహం
పొందుగ వెల్గుచు నుండును
అందున నే వెల్గుచుండు • ననయము హంసా.

సోహం బీజము మధ్యను
సాహసముగ వెల్గునట్టి • సత్యజ్ఞానం
బీహశూన్యత దెలసిన
సోహంబై వెల్గుచుండు • సుస్థిర హంసా.

హృదయమనెడు దర్పణమున
పదమలముగ మనసుచేత • చక్కగ చూడన్
హృదయములో పూర్ణంబను
పదమందున జిక్కు మనసు • పావన హంసా.

మనసెపుడు లీన మగునో
మనసు వికారంబులెల్ల • మానును విదవన్

గనబోవ వేరె లేకను
తను దానై వెల్గుచుండు ♦ తనువెప్పు డంసా.
ఏమాయ యీ జగంబును
నీ మాయయె కాక వేరె ♦ నిజముగ గెలదా
ఏమాయ మాయజేయును
నీమాయే మాయమైన ♦ నీవే హంసా.
కామ క్రోధాదులలో
తా మనియెడి మోహబుద్ధి ♦ తగిలిన మనుజుల్
ఏమాత్రమయిన మోక్షము
సామాన్యం బయిన బొంద ♦ జాలరు హంసా.
నలువ యటంచును కొందరు
నలలితముగ విష్ణువనుచు ♦ శంభుం డనుచున్
కలనైన తన్నుగానక
బలికిన ఫల మేమి గల్గె ♦ పావన హంసా.
ఎక్కడజూచిన నీవే
మక్కువ తోడుతను నిండె ♦ మనుజులలోనన్
చక్కగ దృక్కుల వెలుగుచు
చిక్కులు బాపెదవునీవు ♦ సిద్ధము హంసా.
వాదించవచ్చు శాస్త్రము

భేదించుట కష్టమందురి ♦ బుధజను లెల్లం
వాదము భేదము కొఱకే
వాదంబుల కంద దాత్మ ♦ వాసిగ హంసా.

కను లేకము చేసియుతా
ననుమానము లేక జూడ ♦ నాంతర్యమునన్
వినరాని దాని వినుచును
గనజాలని దానిగాంచు ♦ ఘనుడగు హంసా.

తనుదా నెరుగుట కొఱకై
తనుదా వాదించ వలయు ♦ తత్వజ్ఞు డిలన్
తనుదా వాదము చేసిన
ననుమానము లేక పూర్ణు ♦ డౌగద హంసా.

జీవునకును నీశ్వరునకు
భావింపగ వేరులేదు. ♦ పరిపూర్ణమునన్
జీవునటు గలపి జూచిన
భావమునం దాత్మ యొకటె ♦ భవహరహంసా.

జీవుడు నీశుడు వేరని
కావరమున బల్కగలరు ♦ ఘనుల మటంచున్.
ఏవిధము నైన జీవుని
భావం బేగున్న యట్లు ♦ బల్కునె హంసా.

సందేహ మేమిలేకను
అందములో తనకుదానె ♦ ఆత్మ యటంచున్
పొందుగ భజియించినవా
డందముగా ముక్తిబొందు ♦ ననయము హంసా.

క్షరమునకు సాక్షియై తా
క్షరమే నేననుచు మోహ ♦ చరలో చిక్కెన్
క్షరము నెరింగెడి యక్షర
పురుషుడ నే ననెడి వాడు ♦ పూజ్యుడు హంసా.

సకలంబు తాను దెలియుచు
సకలంబు నెరుంగునట్టి ♦ సాక్షియు తానై
యకలంక మనుచు నెరిగిన
వికలం బేమియును లేని ♦ విమలుడు హంసా.

మోహంబు చేత జీవుడు
దేహంబే ననుచు తన్ను ♦ దెలియక యుండున్
దేహంబే ననియెడుమది
మోహంబును వదలినపుడె ♦ ముక్తుడు హంసా.

వెన్న యఱచేత నుంచుక
పన్నుగ నెయి జేసినట్లు ♦ పరతత్త్వజ్ఞుల్
తిన్నగ దముదా మెఱిగియు
సన్నిట వెలిగేటి వెలుగు ♦ నందిరి హంసా.

జ్ఞానంబనియెడి ఖడ్గము
పూని కరస్థలమునందు • పురుషుండిల న •
జ్ఞానమను యడవి నరకిన
వాని సమానుండు లేడు • వసుధను హంసా.

అజ్ఞానంబను చీకటి
విజ్ఞానంబనెడి జ్యోతి • విమలపుకాంతిన్
అజ్ఞానాంధము బాసియు
సుజ్ఞానముచేత తన్ను • జూచును హంసా.

సద్గురుచేత సర్వము
భావంబున దోచుచుండు • పాటించంగా
సేవేళ వెల్గుచుండెడి
యూవెల్గును గన్నవారి • లమలులు హంసా.

పరిపూర్ణ బోధ తెలియక
నరులెల్లను భేదవాద • నటనల చేతన్
మురియుచు దిరుగును కడకున్
మరిమరి జన్మంబులెత్తి • మరిగెడి హంసా.

ఇదిఘట మిదిపట మిది మఠ
మిదిసర్వంబని యెఱుంగు • సహానాత్ముడు దా
ముదమొప్ప నేకచింతను
వదమలముగ ముక్తుడగును • సత్యము హంసా.

చిన్మయ మెరిగెడు వారలు
మన్మయములు వదలి వేగ ♦ మదిలో గురునిం
చిన్మయుడని సేవించిన
జన్మంబిల నెత్తబోదు ♦ జయగురు హంసా.

మది లేని గురువు శిష్యులు.
మది గలుగని దానిగొల్చి ♦ మదిలో సర్వం
వదలిన వాడే సద్గురు
డిది దెలసిన వాడె పూర్ణ ♦ డెప్పుడు హంసా.

ఇందందనకను పూర్ణం
బెందున జూచినను వెల్గు ♦ హితమతి తోడన్
సందేహము గలవాడల
మందుండై గాంచ లేదు ♦ మలినుడు హంసా.

కలగాంచి మేలుకొన్నను
కలలోన విచిత్రమెల్ల ♦ గనపడ నటులన్
తెలివొంది తన్న గన్నను
కలవలె జగమేమి లేదు ♦ కారణ హంసా,

మొదలు కొనలేక సంతత
సదమలముగ వెల్గుచుండు ♦ సత్య జ్ఞానం
బిది దెలసి మదిని విడిచిన
ముదమొప్పగ వాడు నిత్య ♦ ముక్తుడు హంసా.

సకలము చిన్మయ మంచును
సకలాత్మ స్థితిని జూచు ♦ నాత డవిద్యా
పరి[illegible]గుణంబుల బొందక
అకలంకము తోడ ముక్తు ♦ డౌగద హంసా.

వేయేల జెప్ప వలయును
మాయా మయమైన దాని ♦ మర్మము గనకే
హేయపు సంసారంబును
బాయగలే రిలను జనులు ♦ భవహర హంసా.

మనసును నే నని సర్వము
కనజాలక జేయువారు ♦ కర్మము పాలై
యనయంబు తాపరాశిని
మునుగుచు నుండెదరు సుమ్ము ♦ మూర్ఖులు హం

బలువైన మోహవార్ధిని
గలసిన యట్లుండునాత్మ ♦ గనుగొన కున్నన్
తలపెరిగి తన్ను గన్నను
కలగని మేల్కన్నయట్లు ♦ గనవడు హంసా.

సత్య జ్ఞానానంద
ప్రత్యగభిన్నాద్వితీయ ♦ పరిపూర్ణంబున్
సత్యమును దా నెఱింగిన
నిత్యం బపరోక్షమందు ♦ నిలచును హంసా.

కలలోపలి గాయంబులు
కలదీరిన వెనుక తనకు ♦ గానం బడునా
యిల సంసారము లిట్టివి
మలినాత్ములు వదలలేరు ♦ మరిమరి హంసా.

ఏకములోనన నేకము
ప్రాకటముగ గానుపించు ♦ భావము లోనన్
ఏకమను తెల్వి గల్గ న
నేకంబులు లేవు దనకు ♦ నెప్పుడు హంసా.

లేక జనించిన జగమును
ప్రాకటముగ నున్నదనుచు ♦ బల్కెడు మాయన్
లేకుండ దాను జూచిన
నేకంబై గానుపించు ♦ నెందును హంసా.

మతము లనంగను కల్లయె
సతతము తన్నెరుగునట్టి ♦ సర్వజ్ఞునకున్
హితవు నెరుంగక జనములు
మతిహీనపు మతములెల్ల ♦ మరిగిరి హంసా.

మరుపని మోడి యావరణము
గురుకరుణను వదలిపోవ ♦ గుణములు లేకన్
హరిహరుల కాశ్రయంబగు
పరతత్వం బై వెలుంగు ♦ పావన హంసా.

ఆకాశ మాత్మ యనుచును
ప్రకటముగ శృతులు బల్కు • పద్ధతి జూడ
ఆకాశ మాత్మగాక ప
రాకాశము బ్రహ్మమగును • నవయము హంస •

సత్య జ్ఞాన మనంతము
నిత్యము పరిపూర్ణ శుద్ధ • నిర్గుణ తత్వం
బత్యంతము దా నెరింగిన
నిత్యుండై వెలుగుచుండు • నిజముగ హంసా •

ఆకాశము వలెనిండియు
ప్రకటముగ వెల్గుచున్న • పరతత్వంబున్ •
జేకొని తనలో గన్నను
ప్రకటముగ దానెయగును • పావన హంసా •

సత్యంబై నిత్యంబై
సత్యా సత్యంబులకును • సాక్షియు దానై
సత్యముగ దన్ను గన్నను
సత్యంబుగ ముక్తుడగును • సద్గురు హంసా.

బ్రహ్మం బనంగ వేరా
బ్రహ్మంబని యనగ తానె • ద్వైతై యుండున్
బ్రహ్మాహం బనుచును
బ్రహ్మవిదుడు వలపుచుండు • పావన హంసా.

బ్రహ్మంబ నయితి ననుచును
బ్రహ్మంబే ననుచు విగత ♦ పాపుండగుచున్
బ్రహ్మధ్యానము సేయుచు
బ్రహ్మంబై దా వెలుంగు ♦ భవహార హంసా.

ఎరిగెడి యెరుక నెరింగెడి
ఎరుకను నే ననుచు నెరిగి ♦ యేకంబై తా
నెరుగని యటువలె నెరుగును
ఎరుకనింకో లేరు సములు ♦ యెంచును హంసా.

తనకన్న శివుడు వేరని
తను దెలియని వాడు బల్కు ♦ ధరలో నెపుడుం
తను గన్న యట్టి పురుషుడు
తను నెప్పుడు లేకగల్గు ♦ తథ్యము హంసా.

కర్తృత్వ మొల్ల జేసియు
కర్తను నే ననుచు జనుడు ♦ కర్మము పాలౌ
కర్త్వకర్తృత్వ మొల్ల హాదని
కర్తృకర్తృత్వము జేసి వాడ ♦ కర్తగు హంసా.

పొందక పొందినవాడై
సందేహము లెల్ల విడచి ♦ సత్యజ్ఞానా
నందుండై తా వెలుగుచు
సందడివలె నతడు తిరుగు ♦ ననయము హంసా.

బురదను దిరిగెడి కుమ్మరి
పురుగువలెనే దిరుగుచుండు ♦ భువిలో సాధుల్
ధరలో వారల భావన
నరపశువుల కేమి యెరుక ♦ నయముగ హంసా.

వ్రతములే క్రతువు లదేలా
సతతము తీర్థములయాత్ర ♦ సలుపగ నేలా
హితమై నట్టి యద్వైతపు
మతమందున నిల్చువాడె ♦ మాన్యుడు హంసా.

ఎందుకు యీ జప తపములు
యెందుకు యీ కర్మజాల ♦ మెల్ల సలిపితా
మందరి వలె భువిలోపల
బంధనముల జిక్కగలరు ♦ పావన హంసా.

అద్వైత మనగ నాత్మకు
నద్వైతం బనగ పూర్ణ ♦ మగు సత్యముగా
నద్వైత మార్గ మెరిగిన
నద్వయుడై సతడు వెల్గు ♦ నమలుడు హంసా.

భ్రమమూల మీ జగంబును
భ్రమతో డుత కర్మములను ♦ బహు జేసియు నా
భ్రమదీర కుండు నెప్పుడు
భ్రమదీరిన వాడె మోక్ష ♦ పరుడగు హంసా.

తనువాంఛ లెల్ల వదలియు
తనవాంఛను జెందువాడు ♦ తత్వజ్ఞుండౌ
తనువాంఛ వదల కున్నను
తనువు లనేకంబు గల్గు ♦ తథ్యము హంసా.

దేహాభి మానములవయి
మోహంబులు వదలి మోక్ష ♦ మూల మెరిగినన్
దేహంబు నెత్తి బోడిక
సాహసముగ ముక్తుడగును ♦ సత్యము హంసా.

సతతం బాత్మసమానిని
మతిరహితుం డయ్యు బొందు ♦ మాన్యుం డిలలో
హితమైన పూర్ణతత్వము
సతతము తానై వెలుంగు ♦ సత్యము హంసా.

అహం భావంబునకును
దేహము వాచ్యార్థమనుచు ♦ దెలసిన మీదన్
అహం భావంబును హం
సోహంబై నిలచియుండు ♦ సుమ్మిక హంసా.

అపేక్ష లేక కర్మము
ఓపికతో జేసి శివున ♦ కొప్పించిన తా
నేపాప పుణ్య మెరుగక
యాపర మేశ్వరునిబొందు ♦ నమలుడు హంసా.

దేహం బాత్మయటంచును
మోహంబున మునిగినారు ♦ మూర్ఖపు జనముల్
దేహం బదాత్మ కాదని
మోహంబును వదలువాడె ♦ ముక్తుడు హంసా.

నిత్య మనస్థాత్రియముల
సత్యంబుగ గాంచు నట్టి ♦ సత్యజ్ఞానం
బత్యంత విమలముగ గని
నిత్యం బపరోక్షమగును ♦ నిజముగ హంసా.

మనమును విడచిన సుజనుడు
తనువనియెడి మోహబుద్ధి ♦ తగులక యుండున్
మనసును విడువని మనుజుడు
తను ధనముల జిక్కి యుండు ♦ ధరలో హంసా.

సర్వము బ్రహ్మం బనుచును
సర్వజ్ఞుడు గాంచు నిత్య ♦ సమ్మతి తోడన్
సర్వం బ్రహ్మంబని తుద
నిర్వాణ పదంబు బొందు ♦ నిజముగ హంసా.

నీ వనియెడి నే ననియెడి
భావంబుల నెల్ల వదలి ♦ పర తత్వంబున్
భావింపుచుండి పూర్ణం
బై వెలిగిన గాదె పూర్ణు ♦ లనయము హంసా.

పరమానంద పరాత్పర
పరిపూర్ణం బెందుజూడ ♦ బయలై యుండున్

నరులిది గానగ లేకను
మరిమరి జన్మంబులెత్త ♦ మరిగిరి హంసా.

సగుణము నిర్గుణ మనుచును
నగణితముగ యణువటంచు ♦ నటుపిమ్మట దనుడనుచున్
దగ పరమాణు వటంచును
నిగమంబులు జదివి యుండు ♦ నిజముగ హంసా.

కొందరు తనువంచును మరి
కొందరు మనమంచు నింక ♦ కొందరు భావం
బందున తను మనములకును
పొందుగ తా సాక్షి యనుచు ♦ పోల్చిరి హంసా.

సత్తనుచును మరికొందరు
చిత్తనుచును బల్క గలరు ♦ చిన్మయ మంచున్
అత్తరి యానందంబని
చిత్తంబును దెలియ గలరు ♦ సిద్ధము హంసా.

కోశంబు లాత్మ యంచును
కోశంబులు గావటంచు ♦ కొందరికాత్మన్
కోశాతీత మటందురు
వాశిగ నిజమెరుగ నెవరి ♦ వశమగు హంసా.

నాదం బటంచు కొందరు
మోదంబున నింద వనుచు ♦ పొలువుగ నదియున్
కాదనుచు కళయటంచును
వాదంబులు జేయుచుండు ♦ వసుధను హంసా.

దృక్కు-మను దృశ్యంబని
దృక్కును దృశ్యంబుగా ద • దృశ్యం బనుచున్
మక్కువతో బలికెదరిటు
చక్కఁగ తమ్మెరుగ లేరు • సత్యము హంసా.

లక్ష్యా లక్ష్యము లేకను
పక్షా పక్షములుగాక • పరిపూర్ణంబై
సాక్షియగు దాని నెరిగిన
తక్షణమున దానె యగును • తథ్యము హంసా.

భక్తిజ్ఞాన విరక్తులు
ముక్తికి మూలంబులనుచు • ముఖ్యులు బలుకన్
భక్తిని గురునిం గొలిచిన
ముక్తుండై తా వెలుంగు • మురియుచు హంసా.

పరమాద్వైత విచారము
తరమా గనుగొనుట కెల్ల • తాఁబోటులకున్
గురుమూర్తి సేవఁ జేసిన
పరిపూర్ణుం డగుట గాక • పావన హంసా.

మాయగదా జగమెల్లను
పోయెగదా గురుని కృపను • పొందిన యపుడే
ఆయెగదా పరిపూర్ణము
హాయియగదా వేదమిట్లు • మురియుచు హంసా.

కనులకు గానగ రాకను
మనమున వివరింపరాక • మాయాతీతం

బనయుంబు వెల్గు పూర్ణము
కనులను వెలుపలెనుగాంచ ♦ గల రది హంసా.

సాధన చేసెడి వారలు
మోదముతో సాధనములె ♦ ముఖ్యం బను మన్
యేదరి జేరక యుండెడి
సాధకులకు జిక్కదాత్మ ♦ సత్యము హంసా.

జీవేశ్వరులును గాకను
కేవలముగ వెల్గుదాని ♦ కీలు దెలిసినన్
భావాభావ వివర్జిత
భావజ్ఞుండై వెలుంగు ♦ పావన హంసా.

ఇతరము నెప్పు డెరుంగక
యితరము తా నెపుడు గాక ♦ యితరము విసకన్
మతిలేక మాయగాకను
సతతము పూర్ణంబు వెల్గు ♦ సత్యము హంసా.

అంత ర్బాహ్యంబులతా
సంతతము వెలుంగు నాత్మ ♦ సత్యం బని వే
దాంతులు బల్కుచు నుందురు
అంతర్బాహ్యములు గాని ♦ ఆత్మను హంసా.

అంత ర్బాహ్యము లనియెడి
సంతత సం శయము వదలి ♦ సహజస్థితిగా
మంతనము లేక యుండిన
అంతట తానై వెలుంగు♦నసయముహంసా. 102

—లోకప్రసిద్ధమగు దివ్యౌషధములు—

కలరా మాత్రలు.

ప్రపంచకములో కలరావంటి భయంకరవ్యాధి వేరొకటి లేదు. పరమాత్ముడైనగూడ ఈవ్యాధి సోకగానే ప్రాణప్రదమయిన బిడ్డలనైనను వెన్కకు బెట్టిన నక్కడ విడచి పారిపోవుదురు.

అట్టి ప్రాణవ్యాధికి మా మాత్రలు "రామబాణము వంటి" వని గర్వముతో తెలియజేయు చున్నాము. దేహమందలి రక్తమాంసములు నీరై ఊర్ధ్వ అధోముఖములగుండ నిముష నిముషమునకును వెల్లువవలె బహిర్గతమగుచు కళ్లు లోతునకుబోయి కడుపు రణభేరివలె యుబ్బి యూపిరాడక కాలు చేతుల నరములు పెనవేసుకొని మరణబాధ పడుచు కుడవ 'వమూలి రాదుచున్న ప్తుడైనను దైవానుగ్రహమున మా మాత్ర లుపయోగింప బడెనేని తక్షణము ప్రాణశక్తి కడుపు చులకబడి ప్రాణమునకు స్వస్తవగ్గి బాధ మబ్బు విడిచినట్లు విడుచును ఏపుట్టలో తే పామున్నదో అనుభవముమీద గాని తెలియదు. గుణ మియ్యకున్న వెల మరా ఇవ్వగల వారము. 15 మాత్రలుగల సీసా 1 కి 1 రూపాయి. వి-పి. చార్జి 4 అణాలు. ప్రత్యేకము.

వివిధ సెగలకు వజ్రాయుధము.

పని చేయనిచో తిరిగి సొమ్ము యిచ్చివేయ బడును.

శుక్లనష్టము మొదలగు మూత్రవ్యాని సంబంధ మగు చ్చు, తెల్ల, ఎఱ్ఱ సెగరోగములకు అపర సంజీవని. మూ త్రపూటలలో తప్పక కుదురును. ఒక్క-పర్యాయము పుచ్చు ౦న తక్షణమే గుణము కనుపించును. శ్రవించుట ఒక

దినములోనే ఆగునట్లు చేయును. వెల బుడ్డి 1 కి 2-8-0లు పోస్టేజి 6 అణాలు ప్రత్యేకము. అనుపానాది విధులు మందులతో జేర్చి పంపబడును.

సుందరి

(పడుచుతనమున ముఖమున బయలుదేరు బొటిమలను రూపుమాపును)

దీనిని కొంచెము ముఖమున రాచుకొని 4 గంటలు ఉండిన పిమ్మట చన్నీళ్ళతో కడగవలెను. ఇటుల ప్రతిదినము 1, 2 సారులు చొప్పున గాను దినము ఉపయోగించిన ముఖమందుండు మొటిమలు, మచ్చలు, నశించి ముఖమునకు అందమును సువాసనను కలుగజేయు ముఖవశీకరణము కలిగియుండును. డబ్బి 1 కి రు. 0—8—0.

తాంబూలవర్ధక పొడుము.

ప్రతిదినము స్త్రీలు, పురుషులు, తాంబూలము వేయునపుడు ఒక అరకాసెత్తు పొడుము వేసుకొనిన మంచి పరిమళము గలిగి వాంతి, అరోచకము, శలతిరుగుట, సమస్త దంత రోగములు నివర్తించును. గర్భిణీలు అనుదినము యీ పొడి తాంబూలముతో నుపయోగించిన సుఖ ప్రసవమగును. తమలపాకులు దొరకని సమయములో యీ పొడి ఉపయోగించిన నోటికి మంచి రుచిని పుట్టించి తాంబూలమువలెనే ఆరోగ్యముగా నుండును. నేమేలు. ఇటువంటి పొడుము మరెక్కడ దొరకదని గర్వముతో చెలు ప్రకటన పరచుచున్నది 3 ఫలముల డబ్బీ 10 అణాలు పై వెలకు పోస్టేజీ చేరలేదు. కేట్లాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

పంపుయువారు—కే. యే. యస్. బ్రదర్సు;

మదర్బనీ ప్రెస్సు; నరసాపురము. అభివ్రాయపవలెను.